మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :285 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 16-03-2025 పేజీలు :8 వెల : 3 రూ


## మంత్రి సీతక్క మాస్ వార్నింగ్..



హైదరాబాద్: సోషల్ మీడియా)లో తన ఫొటోలు మార్ఫింగ్ చేసి మానసిక క్షోభకు గురి చేశారంటూ మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధాన్నీ కొంతమంది దుర్మార్గులు తప్పుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా వల్ల తాను కుమిలిపోయానని, దాన్ని కట్టడించడం చాలా అవసరమని అన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్నారని, దాంతో తాను డీ మోరల్ అయినట్లు సీతక్క వెల్లడించారు. సోషల్ మీడియాను బీఆర్ఎస్ అబద్ధాల ప్రచారానికి వాడుతోందని, అది కుటుంబాలను బజారుకీడుస్తోందని మండిపడ్డారు.సోషల్ మీడియా దుష్ప్రచారం గురించి తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం తామందరికీ రిలీఫ్ అనిపించిందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలు రాజకీయాల్లో ఎదగడమే చాలా కష్టమని, అలాంటిది తాము ఈస్థాయికి వస్తే మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ ఆగ్రహించారు. సోషల్ మీడియాను సోషల్ సర్వీస్‌కు వాడుకున్న తానూ అందరిలాగానే ఇబ్బందులకు గురైనట్లు చెప్పుకొచ్చారు. కరోనా సమయంలో ఎంతో సర్వీస్ చేశానని, దానిపైనా సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శించారంటూ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. బాడీ షేమింగ్, ఫొటోలు మార్ఫింగ్, అనని మాటలు అన్నట్లుగా చూపిస్తున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారం చేపటిన నాటి నుంచి మాపై ఈ దాడులు మరీ ఎక్కువైపోయాయంటూ ఆరోపించారు. అన్నాచెల్లెళ్లు చేతిలో చెయ్యి వేసుకున్నా మరోరకంగా చూపుతున్నారని మంత్రి మండిపడ్డారు. సోషల్ మీడియాను మంచికి వాడాలే తప్ప చెడుకు కాదంటూ హితవు పలికారు. అబద్ధాలపైనే బీఆర్ఎస్ నడుస్తోందని, ఏ రోజుకైనా నిజమే గెలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా బురద చల్లుతున్నారని, కడుక్కోవడం తమ వంతు అవుతోందంటూ మంత్రి సీతక్క చెప్పారు.

## బుల్లెట్ ట్రైన్‌కు ధీటుగా భారత్‌లో హైపర్‌లూప్

భారతీయ రైల్వే సహకారంతో చెన్నై ఐఐటీ టీమ్ 422 మీటర్ల హై స్పీడ్ టెస్ట్ ట్రాక్ సిద్ధం చేసింది. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ హైపర్ లూప్ ప్రాజెక్ట్‌ను సందర్శించి పురోగతిపై సమీక్షించారు. హైపర్ లూప్ ట్రాక్ ప్రాజెక్ట్‌లో పురోగతిపై హర్షం వ్యక్తం చేశారాయన. ఈ ప్రాజెక్ట్ కోసం ఎంతో కృషి చేస్తున్న చెన్నై ఐఐటీ టీమ్‌ను అభినందించారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు రెండు విడతలుగా కేంద్రం దాదాపు 18 కోట్లు మంజూరు చేసింది. మూడో విడతగా మరో 8 కోట్ల నిధులను ప్రకటించారు. చెన్నై ఐఐటీ 2లో



## కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమా ..? వర్క్ ఫ్రం ఫామ్ హౌసా..?

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్(%ఖజ=%)పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..''కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరు. రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత 2లో

## దారుణం..

వరంగల్: బ్యాంకు వారి వేధింపులు తాళలేక కుటుంబం మొత్తం ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన వరంగల్ జిల్లాలో చోటు చేసుకుంది. వరంగల్ నగరానికి చెందిన చిలుకూరి బ్రదర్స్.. "చిలుకూరి బ్రదర్స్ క్లాత్ స్టోర్ పేరిట దుకాణం నిర్వహిస్తున్నారు. అయితే వ్యాపార, కుటుంబ అవసరాల నిమిత్తం ఓ బ్యాంకు నుంచి అప్పుగా కొంత నగదు తీసుకున్నారు. వ్యాపారం నష్టాల్లో కూరుకుపోవడంతో బ్యాంకుకు వాయిదాలు చెల్లించడం ఇబ్బందిగా మారింది. దీంతో బ్యాంకు ఏజెంట్లు చిలుకూరి బ్రదర్స్ ఇల్లు, దుకాణం వద్దకు వస్తూ వారిని వేధించడం మ్మొదలుపెట్టారు. అందరి ముందే అవమానిస్తూ కించపరిచారు. ప్రతి రోజూ ఇబ్బందులు పెడుతూ వేధించారు ఏజెంట్లు. వారి వేధింపులు తాళలేక సదరు కుటుంబసభ్యులు మొత్తం వరంగల్ చౌరస్తాలో ఆత్మహత్యాయత్నం చేశారు. అంతా కలిసి ఒంటిపై పెట్రోల్ పోసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. మంటల్లో కాలిపోతూ ఆర్తనాదాలు చేశారు. అయితే అక్కడ ఉన్న స్థానికులు బాధితులను కాపాడే ప్రయత్నం చేశారు. మంటలు ఆర్పివేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అనంతరం 108కి సమాచారం ఇచ్చి ఆస్పత్రికి తరలించారు. బాధితులను పరీక్షించిన వైద్యులు ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. కాగా, ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు.





## రాజాసింగ్ ఎపిసోడ్‌పై బండి సంజయ్ ఏమన్నారంటే..



కరీంనగర్: బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. ఇవాళ(శనివారం) కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు.బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీ లు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డిలీమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయకముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

## మంత్రి ఉత్తమ్‌వి పచ్చి అబద్ధాలు.



హైదరాబాద్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు.తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పొతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం 2లో

## మళ్లీ నేనే ముఖ్యమంత్రిని.. చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి.



హైదరాబాద్, మార్చి 15: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. శనివారం మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్న ఆయన.. రెండోసారి కూడా తానే ముఖ్యమంత్రిని అవుతానని ధీమా వ్యక్తం చేశారు. తొలిసారి బీఆర్ఎస్ పార్టీపై వ్యతిరేకతతో తమకు ఓటు వేశారని.. రెండోసారి మాత్రం ప్రేమతో ఓట్లు వేస్తారని చెప్పుకొచ్చారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లు అని సీఎం రేవంత్ అన్నారు. తన పనిని నమ్ముకుని తాను ముందుకెళ్తున్నానని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్టేచర్ 2లో

# కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమా లేక.. వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా?: సీఎం రేవంత్..

విద్యుత్ ఇస్తున్నాం. దాని కోసం రూ. 1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అద్దె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు అందిస్తాం. కేసీఆర్ విషయంలో స్టేచర్‌పై మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నామని" చెప్పారు. కాగా, తెలంగాణ శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# మంత్రి ఉత్తమ్‌వి పచ్చి అబద్ధాలు.

పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

# బుల్లెట్ ట్రైన్‌కు ధీటుగా భారత్‌లో హైపర్‌లూప్

ప్రొఫెసర్లు..స్టూడెంట్స్‌తో ఇంటారాక్టయ్యారు అశ్వీనీ వైష్ణవ్. వేగంతో పాటు భద్రతకు ప్రాధన్యాతను ఇస్తూ ఈ ప్రాజెక్ట్‌ను సక్సెస్ చేయాలని సూచించారు . హైపర్‌లూప్ అంటే వేగంగా ప్రయాణించేందుకు తయారుచేసే హైస్పీడ్ ట్రాక్ , ప్రత్యేకంగా విద్యుదయస్కాంత ట్రాక్‌ను తయారుచేస్తారు .ఒక ప్రత్యేకమైన ట్యూబ్‌లో ఈ ట్రాక్ ఉంటుంది. ఈ హైపర్‌లూప్‌లో రైళ్లు గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తాయి. మరింత అభివృద్ధి చేస్తే ఈ హైపర్‌లూప్ గంటకు 12వందల కిలోమీటర్ల వరకు వెళ్లగలదు. ఒక ట్యూబ్‌లో వ్యాక్యూమ్ సృష్టించడం ద్వారా ఇది పరుగులుదీస్తుంది. ప్రస్తుతం ఇది ప్రయోగాత్మక దశలో ఉంది

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రారంభించిన మందుల సామేల్

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 15: తుంగతుర్తి మండల కేంద్రంలోని వెంపటి రోడ్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ విచ్చేసి తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి వీరు ఇరువురి చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన క్యాంప్ కార్యాలయాన్ని అసంపూర్తిగా నిర్మించి గాలికి వదిలేసారని ఏ ఒక్కరోజు గాని క్యాంప్ కార్యాలయాన్ని గాని అందులో జరిగే పనులను గురించి గాని పట్టించుకున్న దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్యాంపు కార్యాలయంలో అసంపూర్తిగా వదిలేసిన పనులను పూర్తి చేసి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి



గోవర్ధన్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, తిరుమలగిరి మండల అధ్యక్షులు ఎల్సోజి నరేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, దాసరి శ్రీను, మాచర్ల అనిల్, కలకోట్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ నేనే ముఖ్యమంత్రిని.. చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి.

కాదు.. స్టేట్ ఫ్యూచ్ ముఖ్యం అని సీఎం ఉద్ఘాటించారు. రాష్ట్రంలో 25 లక్షల మంది పైచీలుకు రుణమాఫీ జరిగిందని సీఎం రేవంత్ చెప్పారు. ఒక్క కుటుంబంలో నలుగురు ఉన్న రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య కోటి ఉంటుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కోటిమంది మహిళలకు ఖచ్చితంగా లబ్ధి చేకూరుస్తామన్నారు. వారు ఇప్పుడు మాట్లాడకపోయినా.. తమకే ఓటు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. గతంలో తాను చెప్పిందే జరిగిందని.. భవిష్యత్‌లోనూ తాను చెప్పిందే జరుగుతుందన్నారు. జనాభా లెక్కలపై కేంద్రం బడ్జెట్ అంచనాలు అడిగింది.. 2027లో జనాభా లెక్కలు నోటిఫై చేస్తారనే అంచనా ఉందన్నారు సీఎం. డీలిమిటేషన్‌కు కేంద్రం సమాయత్తమవుతోందన్నారు. దక్షిణాదికి నష్టం జరగకుండా తమ వంతు ప్రయత్నాలు తాము చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

# నేటి కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభను విజయవంతం చేయండి

## ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 15: ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన విజయవంతంగా చేపట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈనెల 16న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అధ్యక్షతన నిర్వహించ తలపెట్టిన కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్ పిలుపునిచ్చారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన పై నిర్లక్ష్యం చేయగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు రాగానే సాక్షాత్తు నిండు అసెంబ్లీలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా చట్టబద్ధ కల్పించడం కాంగ్రెస్ పార్టీ ఘనత అన్నారు. గత ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని, ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. సబ్బండ వర్గాలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రజా పాలనకు కృతజ్ఞతగా నిర్వహిస్తున్న సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాది గా తరలిరావాలని కోరారు.

# సీఎం బహిరంగ సభకు వేలాదిగా తరలుదాం

## టిపిసిసి మాజి రాష్ట్ర కార్యదర్శి బొజ్జ సమ్మయ్య యాదవ్



స్టేషన్ఘన్పూర్ మార్చి 15 నమస్తే హైదరాబాద్ సీఎం బహిరంగ సభ విజయవంతం చేయాలని టిపిసిసి మాజి రాష్ట్ర కార్యదర్శి బొజ్జ సమ్మయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘణపుర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా 800 కోట్ల రూపాయల నిధులతో సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని, నాయకులందరూ జరగబోయే అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. అందుకు ప్రతీ గ్రామం నుండి గామ నాయకులు భారీగా ప్రజలతో మమేకమైన సభను విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల వారిగ ఇంచార్జ్ లు భాద్యతలు తీసుకోవాలని సూచించారు.

# నూతన గృహప్రవేశానికి హాజరు అయిన ఆయిల్ సీడ్స్ చైర్మన్ .జంగా రాఘవరెడ్డి

కాజిపేట్ మార్చి 15 నమస్తే హైదరాబాద్ వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండల్ 45వ డివిజన్లో తరలపెల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నన్నపోయిన యాదగిరి యాదవ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ దుర్గా సొసైటీ మాజీ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి బషీర్ 45వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హనంకొండ మండల సెక్రెటరీ ఇల్లందుల సంతోష్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జైరుపోతుల కృష్ణంరాజు దుబ్బాక మోహన్ గౌడ్ దేవోజి రాజశేఖర్ జవాజి కట్టమలు గ్రామ పార్టీ అధ్యక్షుడు మానుపాటి రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాచర్ల కృష్ణమూర్తి గౌడ్ విశ్వనాథం గౌడ్



కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆరూరి డేవిడ్ ఆరూరి శ్రీనివాస్ ఎస్పాదం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# సీసీ రోడ్డు పనులను సందర్శించిన కాంటెస్ట్ కార్పొరేటర్. సందెల విజయ్



**కాజిపేట్ మార్చి 15 నమస్తే హైదరాబాద్** పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ డీజిల్ కాలనీ వెలంగని చర్చ్ నుండి భవాని నగర్ మెయిన్ రోడ్డు కు వెళ్లే దారి యందు కొత్త సిసి రోడ్డు పనులను సందర్శించిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ కాంట్రాక్టర్ యాదవ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు సత్యవరం మధుకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో దారుణం.. హ్యాపీ హోలీ అంటూ యాసిడ్‌తో దాడి..

హోలీ పండగ రోజున హైదరాబాద్ నగరంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. సైదాబాద్ భూలక్ష్మీ మాతా ఆలయం అకౌంటెంట్‌పై యాసిడ్ దాడి జరిగింది. గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోపలికి వచ్చి 'హ్యాపీ హోలీ' అంటూ అకౌంటెంట్ తలపై యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో అకౌంటెంట్ నర్సింగ్ రావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నర్సింగరావును ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి.. ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.సాయంత్రం సమయంలో ఆలయం లోపలికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి హ్యాపీ హోలీ అంటూ అకౌంటెంట్ నర్సింగ్ రావుపై యాసిడ్ పోశాడు. దాడి అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దారుణ ఘటనకు సంబందించిన దృశ్యాలు సీసీ టీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి.. ఈ ఘటనతో ఆలయ పరిసర ప్రాంతాల్లో భయాందోళన నెలకొంది.. తీవ్ర గాయాలతో అకౌంటెంట్ విలవిలాడిపోయారు.. కాగా.. సైదాబాద్ ఆలయంలో యాసిడ్ దాడి ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని పట్టుకునే పనిలో ఉన్నారు. నిందితుడి కోసం నాలుగు బృందాలతో గాలిస్తున్నారు

# ప్రభుత్వ కృతజ్ఞతా సభను విజయవంతం చేయండి

### చింతకుంట్ల వెంకన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 15:తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ మరియు బీసీ కులగలను చేసినందుకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మరియు కాంగ్రెస్ పార్టీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత తెలిపేందుకు ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేస్తామని తెలపకపోయినా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందుగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించి అదేవిధంగా వర్గీకరణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి వర్గీకరణకు పచ్చ జెండా ఊపిందని అలాగే బీసీ కుల కులగణన తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాజీ మంత్రివర్యులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు పాల్గొంటారు అని తెలిపారు. తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత మందుల సామెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభను నియోజకవర్గ నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

# సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామేల్

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 15: తుంగతుర్తి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో జరిగే ఎస్సి ఏబిసిడి వర్గీకరణ మరియు బీసీ కుల గణన చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపేందుకు తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మందుల సామెల్ ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభా స్థలిని రాష్ట్ర రైతు సమన్వయ సమితి సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం కూడా బీసీ కులగరణ చేపట్టలేదని ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ అమలు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది అని అన్నారు. దశాబ్దాల కాలంగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ, బీసీ కుల గణన చేయడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రెండింటిని విజయవంతంగా అమలు చేసిందని అందుకే కృతజ్ఞతాపూర్వకంగా ప్రజా బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగల్ వండర్ చైర్మన్ గుడిపాటి సైదులు,తుంగతుర్తి



మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, థాయం ఝాన్సీ రాజ్ రెడ్డి దాసరి శ్రీను కలకోట్ల మల్లేష్ మిట్ట గడపల అనుక్ మంగళపల్లి నాగరాజు ,కొండరాజు, భాషబోయిన వెంకన్న, మాజీ ఎంపిటిసి మాన్సింగ్, మిర్యాల నాగయ్య, బొంకురి నాగయ్య, వివిధ మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తారోక నిర్వహించారు . ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటలకు సకాలంలో నీళ్లు అందక వరి పంట పొలాలు ఎండిపోవడంతో రైతన్నలు కన్నీరుగా విలపించారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగారపు రమేష్ మాట్లాడుతూ, ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంతమంది రైతులు నష్టపోయారని గుర్తించి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలం వెలదీస్తుందన్నారు. నవబుపేట రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసి రైతుల పంటలకు నీరు అందించాలని కరెంటు నిరంతరం అంతరాయం లేకుండా చూడాలని.రిజర్వాయర్ నుండి నీటిని చెరువులు కుంటలు నింపితే రైతుల పంటలు ఎండిపోయేవి కాదన్నారు. రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని రైతు భరోసా సాగు చేస్తున్న భూములకు ఇవ్వాలన్నారు. రైతు రుణమాఫీ 2014 నుండి 2023 లోపు రైతులందరికీ రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ల నుండి నీరును అందించి రైతుల పంటలు ఎండిపోకుండా చూడాలని లేనియెడల రైతులను ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, రెడ్డి రాజుల నారాయణ, చింత మైసయ్య, సాలయ్య, దూసగాని సుమా, యాకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కాజిపేట్ మార్చి 15 నమస్తే హైదరాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్(%ూజ=ఋూ%) కాజిపేట్ ఆరు బ్రాంచ్లీల వారి ఆధ్వర్యంలో కాజీపేట సంఘ్ కార్యాలయం వేదికగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ చింతా మురళీ మరియు సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ శ్రీ సాధినేని వెంకటనారాయణ అధ్యక్షతన మరియు కాజీపేట సంఘ్ నాయకులు సంయుక్తంగా మహిళా మూర్తులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న డివిజన్ నాయకురాలు మహాలక్ష్మి మరియు ఆరు బ్రాంచీల సెక్రటరీ, చైర్మన్ మరియు ఆఫీస్ బేరర్స్ , ఎంప్లాయిస్ మరియు మహిళా ఎంప్లాయీస్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ బ్రాంచ్ సెక్రటరీ కోదాటి దిలీప్ ఇతర సెక్రటరీలు బల్విందర్, అభిలాష్, ముస్తాక్, మధు,పాక రాజ్ కుమార్ మరియు



కోటేశ్వర్ రావు, కృష్ణ, నవత, శ్రీదేవి , స్వప్న, సరిత,సంజీవ, వెంకటేశ్వరలు తదితరులు పాల్గొన్నారు..

# సీఎం బహిరంగ సభకు భారీగా తరలి రండి

## వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్



వేలేర్ మార్చి 15 నమస్తే హైదరాబాద్ స్టే?ఘనపూర్ నియోజకవర్గంలో 800 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు కడియం శ్రీహరి నేతృత్వంలో శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం 16 వ తేదీన విచ్చేయుచున్నారు కావున మన స్టే?ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్ని శాఖల నాయకులు మహిళలు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొని సభని విజయవంతం చేయాలని సద్దాం హుస్సేన్ కోరారు

కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, స్టే?ఘనపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్ కూరపాటిశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# అలరించిన భరతనాట్య నృత్య ప్రదర్శనలు..



నమస్తేహైదరాబాద్,శేరిలింగంపల్లి : మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అశ్విని, హర్షిత రెడ్డి, ఐక్యత వర్మ , శ్రీ సాయి రామ్ ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా పుష్పాంజలి, వినాయక కౌతం, నటేశ కౌతం, బ్రహ్మాసంది కౌత్వం, హంసానందిని జతిస్వరం, పరిపాహి శ్రీ చాముండేశ్వరి దేవి కృతి ,పదం, శృంగార లహరి, సురిటీ తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.



# కార్పొరేటర్ ను కలిసిన స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్ కాలనీల మైనార్టీ నాయకులు

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్ కాలనీల మైనార్టీ నాయకులు, హెచ్ఎంటి కాలనీలోని రెయిన్ బో హోమ్స్ కమ్యూనిటీ సభ్యులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందిస్తూ ఆయా కాలనీలు, అపార్ట్మెంట్లలో తలెత్తినటువంటి సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. డ్రైనేజీ, మంచినీటి కొరత, సమస్యలను విడతల వారిగా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. డ్రైనేజీ, మంజీర మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని, మియాపూర్ డివిజన్లో ప్రతి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ మైనార్టీ నాయకులు మోహిన్,యధుల్ల, కాజా, ఇబ్రహీం, భాష, మక్బూల్, మహిబు, అజీమ్, స్థానిక నాయకులు రాజు గౌడ్, విజయ్, పాండు, రెయిన్ బో హోమ్స్ కమ్యూనిటీ సభ్యులు సుధీర్, ప్రకాష్,సంతోష్ రాయ్, మహేష్, వెంకటేష్, చిట్టిబాబు,చెన్నకేశవ, శర్మ,శివ, రామకృష్ణ, సంతోష్, సంపత్ రావు, విద్య సాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

దేవర్పుల (నమస్తే హైదరాబాద్) :ప్రాథమిక పాఠశాల సింగరాజుపల్లి లో శనివారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థిని విద్యార్థుల కు తల్లితండ్రుల ముందు కథలు చెప్పడం,రాయడం,పద్యపఠనం,భాషా పరిజ్ఞానం, చతుర్విధ ప్రక్రియలు, ప్రాజెక్ట్ పనులకు సంబంధించిన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం తల్లితండ్రులకు కూడా ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. వీరిలో విజేతలకు బహుమతులు అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ అంబటి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా టీచర్లు మాధవి ,చైతన్య, సునీత ల తో పాటు తల్లి తండ్రులు రాజు,జ్యోతి, నరేష్, ఉమ, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## మేడిపల్లిలో ఘనంగా కాన్సిరాం జయంతి వేడుకలు

### మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ): బహుజన సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు బానోతు రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సృష్టికర్త బడుగు బలహీనవర్గాలకి రాజ్యాంగ ఫలాలను అందించిన మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాన్ని నెరవేర్చిన బహుజన మేధావి దాదాసాహెబ్ మాన్యవార్ కాన్సిరామ్ గారి 91,వ జయంతిని జిల్లాలోని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనిమేడిపల్లి లో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనితారెడ్డి, వచ్చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం శీలం అనిత రెడ్డి, మాట్లాడుతూ మహనీయులు మనకోసం ఎన్నో కష్టాలు అనుభవించి వారు చూపిన దారిలో నడవాలని భారతదేశాన్ని లో ఉన్న బడుగు బలహీన వర్గాలను పీడిచుకు తింటున్న అగ్రవర్ణాలను గజగజ ఉనికించిన మాన్యవర్ కాన్సిరామ్, వారు పెట్టిన పార్టీలో మనం నడవడం చాలా సంతోషమనితెలిపినారు. జిల్లా ఇంచార్జి గౌడ సుదర్శన్ ,మాట్లాడుతూ,కాన్షీరామ్, పని విధానం అట్టడుగు వర్గాల నుండి అత్యధిక జనాభా కలిగి ఉన్న రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్సిరామ్ గారిది అని అన్నారు.

జిల్లా అధ్యక్షులు బానోతు రవీందర్ నాయక్, మాట్లాడుతూ, కాన్సిరామ్, చూపిన బాటలో మనము ప్రయాణించాలి జిల్లా స్థాయి నుంచి మండల బూత్ స్థాయిల వరకు కమిటీలను వేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ సత్తా చాటాలని దానికి మీరందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు

జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవల్లి మల్లేష్,
జిల్లా ప్రధాన కార్యదర్శి సుక్క దయానంద్,
జిల్లా కోశాధికారి కొప్పు రాజయ్య, జిల్లా ఈసీ మెంబర్ రాగిరి జ్ఞానేశ్ ,
మేడ్చల్ అసెంబ్లీ
ఇన్చార్జి మల్లె పోగు విజయ రాజు,
అధ్యక్షులు చీర్యాల జంగయ్య, ప్రధన కార్యదర్శి గ్యార గోవర్ధన్,
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బిర్రు యాక స్వామి, మహిళా అధ్యక్షురాలు సుప్రియ రెడ్డి, ఉప్పల్ అసెంబ్లీ ఇన్చార్జికొండఅప్పారావు ,
అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మింద్రాల నర్సింగరావు,
కూకట్ పల్లి అసెంబ్లీ
అసెంబ్లీ అధ్యక్షులు శ్రీరామ్, మల్కాజ్గిరి అసెంబ్లీ శ్రీనివాస్ ,
ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షులు వేరుపుల గౌతమ్ రాజు, కార్యదర్శి వర్ధన్,లక్ష్మణ్,

బహుజన సమాజ్ పార్టీ విధి విధానం నచ్చడం తో ఉప్పల్ అసెంబ్లీ నుండి ఈరోజు నూతనంగా పార్టీలో చేరినందున టి. ఎస్.కే జ్యోతి, శ్రవణ్, కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనిత రెడ్డి, చేతుల మీదుగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## దళితులపై అభిమానం ఉంటే జగదీశ్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలి

### సభ్యత్వం రద్దు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దిని చాటుకోవాలి

### బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ జాడి రామరాజు నేత



నమస్తే హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీకి దళితులపై అభిమానం ఉంటే దళిత స్పీకర్ ను అవమానపరిచేలా మాట్లాడిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ జాడి రామరాజు నేత డిమాండ్ చేశారు.శనివారం ఏటూరునాగారం మండల కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్,సిపిఐ,సిపిఎం తోకపార్టీలు మాత్రమేనని అన్నారు.అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు దళితులపై ప్రేమ అభిమానం ఉంటే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను నిండు సభలో అవమాన పర్చే విదంగా మాట్లాడిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వం ఎందుకు రద్దు చెయ్యలేదో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,శ్రీధర్ బాబు తెలంగాణ ప్రజలకు చెప్పాలని అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర పోరాటం నాటి నుండి నేటి వరకు దళితులను ఓట్ల కోసం మాత్రమే ఉపయోగించుకొని లబ్ది పొందాలని చూస్తది కానీ దళితులను దగ్గరకు తీసుకున్న చరిత్ర లేదని ఆరోపించారు.1952లో నాటి తొలి న్యాయశాఖ మంత్రిగా భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంట్ లో మహిళ బిల్లు ప్రవేశపెడితే నాటి ప్రధాన మంత్రి జహర్ లాల్ నెహ్రూ అవమానపరిచే విదంగా మాట్లాడి అంబేద్కర్ ను రాజీనామా చేపించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు.నాటి నుండి చిత్తశుద్ధి కొట్టినట్టు 2018 సంత్సరంలో నాటి ముఖ్యమంత్రి నేటి ప్రతిపక్ష నేత కేసిఆర్ కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యే సంపత్ కుమార్ అసెంబ్లీ స్పీకర్ ను అవమానపరిచారని శాసనసభ సభ్యత్వం రద్దు చేస్తే నాటి ప్రతిపక్ష నాయకులు నేటి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు స్పందించలేదో తెలంగాణ ప్రజలకు చెప్పాలని అన్నారు.అదేవిదంగా కాంగ్రెస్ కు తోక పార్టీలుగా చెలామణి అవుతూనే బిఆర్ఎస్,సిపిఐ,సిపిఎం పార్టీలు ఆదివాసీ దళిత, బహుజన వర్గాల ప్రజల్లో పల్లెలో పట్టణాల్లో ప్రజల్లో పట్టుకోల్పోయారు కాబట్టి బిఆర్ఎస్ పార్టీ మనుగడ కోసం తెలంగాణ వ్యాప్తంగా ధర్నా చేశారన్నారు. అదేవిదంగా ఆదివాసీ దళిత బహుజన వర్గాల మేధావులు ఒక్కసారి ఆలోచించండి,అసెంబ్లీలో దళితులకో న్యాయం,అగ్రవర్ణాల ఎమ్మెల్యేలకు ఇంకో న్యాయమా అని అన్నారు.ఇప్పటికైనా ఆదివాసీ బిడ్డగా తెలంగాణ మంత్రిగా స్పీకర్ ను అవమానపరిచ్చినందుకు జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వం రద్దు చెయ్యమని కోరితే కాంగ్రెస్ పార్టీ నాయకులు శాసన సభ్యత్వం రద్దు చెయ్యకుండా అడ్డుకొని బడ్జెట్ సమావేశలకు హాజరుకాకుండ సస్పెండ్ చెయ్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు సభ్యత్వం రద్దును అడ్డుకొని సస్పెండ్ చేపించి దళిత స్పీకర్ ను ఆదివాసీ బిడ్డను మహిళ మంత్రిని కాంగ్రెస్ పార్టీ అవమానపరిచిన చరిత్ర అధికార పార్టీ నాయకులదని అన్నారు.ఇప్పటికైనా ఆదివాసీ,దళిత,బహుజన,మైనార్టీ వర్గాల ప్రజలకు మద్దతుగా ఉండే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు.ఇప్పటికైనా ఆదివాసీ,దళిత,బహుజన వర్గాల పార్టీ బీజేపీని కాపాడుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

## ఉద్యమం పేరు చెప్పుకొని ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులు

### బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

### మీడియా కమ్యూనికేషన్ జిల్లా చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి




నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కాని వరంగల్ జిల్లాలో కాని బిఆర్ఎస్ నాయకులు చేసింది ఏమి లేదని,ఉద్యమాలతో ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కానీ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదని జిల్లా మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి అన్నారు. శనివారం హన్మకొండ 59 వ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై మాజీ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేసిన తీవ్ర వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు.ఎమ్మెల్యే నాయినికి అనుభవం లేదని మాట్లాడిన బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని,గత 35 సంవత్సరాల నుండి నాయిని ప్రజాక్షేత్రంలోనే ఉన్నారని గుర్తు చేశారు.మీలాగా వివిధ స్కీంలలో నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించిన నిధుల్లో ఎంత కమీషన్ నొక్కుదామా,కాంట్రాక్టర్ కమీషన్ ఇవ్వకపోతే పనులు ఎట్లా ఆపాలి అనే ఆలోచనలు మీ నాయకులవని,మీరు చేసిది తప్పులు,చెప్పేది గొప్పలు అని ఎద్దేవా చేశారు.పోరాటాలు ఉద్యమాల పేరుతో పబ్బం గడపడం మీకు వెన్నెతో పెట్టిన విద్య అని విమర్శలు చేశారు.మీరు నిఖార్సైన నాయకులైతే మామునూరు ఎయిర్ పోర్ట్ ఎందుకు తేలేదు,కాళోజి కళాక్షేత్రం ఎందుకు పూర్తి కాలేదు అనేది ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. వర్షాకాల సమయంలో వరదలతో హన్మకొండ నగరం మునిగిపోతే పది సంవత్సరాల కాలంలో మీరు ఎందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో నయీం నగర్ బ్రిడ్జికి నిధులు తీసుకు వచ్చి వరద ముంపుకు కాకుండా శాశ్వత పరిష్కారం చేసిన ఘనత నాయిని రాజేందర్ రెడ్డికే దక్కిందన్నారు.మీరు అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు మిమ్ములను ప్రజలు ఎందుకు ఓడించారో చెప్పాలన్నారు.30 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నిత్యం ప్రజల పక్షాన నిలిచిన నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి అని,పదేళ్ళ పాలనలో చిత్ర హింసలకు గురిచేసిన వ్యక్తీ ఎవరో అందరికి తెలుసన్నారు.పదేండ్లు అధికారంలో ఉండి ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేని అసమర్దులు మీరా మా ఎమ్మెల్యే గురించి మాట్లడుతారా అని మండిపడ్డారు.పదేళ్ళలో చేయలేని అభివృద్ధిని 16 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది అది మింగుడు పడని బిఆర్ఎస్ నాయకులు నీతిమాలిన మాటలు మాట్లాడుతున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు పురెల్ల రవి,తేళ్ళ సుగుణ, తేళ్ళ కిశోర్, అమిత్,తదితరులు పాల్గొన్నారు.

## యూట్యూబర్ హర్షసాయిపై సజ్జనార్ ఫైర్..

యూట్యూబ్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్స్ కొందరు డబ్బు కోసం అతిగా ప్రవర్తిస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, ఇతర జూదాల వైపు ఫాలోవర్స్‌ను ఉసిగొల్పుతున్నారు. కొంతమంది అమాయక వ్యక్తులు వారి మాటలు నమ్మి.. బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి.. సర్వస్వం కోల్పోతున్నారు. మరికొందరు చేసిన అప్పులు కట్టలేక.. ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ మధ్య ఇలాంటి ఘటనల గురించి తరచూ వింటూనే ఉన్నాం. తొలుత చిన్న మొత్తాల్లో మొదలైన ఈ జూదం.. ఆ తర్వాత ఒక వ్యసనంలా మారిపోయి.. జీవితాలను చిన్నాభిన్నం చేస్తోంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలు యువకులు ఈ బెట్టింగ్ యాప్స్ బలి తీసక్నుంటున్నాయి. ఇలాంటి తప్పుడు పనులు చేసే ఇన్ఫూయెన్సర్ల బెండు తీస్తున్నారు సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్. యువకులను హెచ్చరిస్తూనే.. ఇలాంటి ఇన్ఫూయెన్సర్లను అన్ ఫాలో చేసి.. వారి అకౌంట్లకు రిపోర్ట్ కొట్టాలని సూచిస్తున్నారు. అంతేకాదు అతి చేస్తోన్న వారిపై పోలీసులకు కూడా ఆయనే ఫిర్యాదు చేస్తున్నారు. తాజాగా ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయి బెట్టింగ్ యాప్ ప్రమోషన్ గురించి.. గతంలో మాట్లాడిన వీడియోను ఐపీఎస్ అధికారి సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



నమస్తే హైదరాబాద్ : :బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది.రాయపర్తి మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డూరి బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం,ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అందజేశారు.ఈ సహాయన్ని బాధిత కుటుంబ సభ్యులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధులు గబ్బెట యాకయ్య,ఎండీ యూసఫ్,స్థానిక నాయకులు స్థానిక మాజీ సర్పంచ్ గజవెల్లి ప్రసాద్,గ్రామ పార్టీ ముఖ్య నాయకులు వశపాక కుమారస్వామి, గజవెల్లి రాజు,పురుషోత్తం,రాధాకృష్ణ,ఎండీ రంజాన్,వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపవరింగ్ కన్జుమర్ ఈజ్ ఎన్సురింగ్ జస్టిస్

## వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి


నమస్తే హైదరాబాద్ : :ఎంపవరింగ్ కన్జుమర్ ఈజ్ ఎన్సురింగ్ జస్టిస్ అని వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.శనివారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆద్వర్యంలో నేషనల్ వైస్ చైర్మన్ అండ్ అడ్వైజర్ డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన హన్మకొండ లోని స్వధార్ ఆశ్రమంలో ఈ సారి ప్రభుత్వ అంశం స్థిరమైన జీవన విధానానికి న్యాయమైన పరివర్తన/మార్పు,ఈ అంశంపై మహిళలకు,సిబ్బందికి వినియోగ దారులు హక్కుల చట్టం 2019,రక్షణ బాద్యతలపై డాక్టర్ అనితా రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటిని వినియోగించుకోగలుగుతారని,వస్తు సేవలు వినియోగించుకోవడం మన హక్కు.ప్రతి పౌరుడు ఈ హక్కులను గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరు మన హక్కుగా నాణ్యమైన వస్తువులనే వినియోగించాలని వినియోగ దారుల హక్కుల చట్టంపై అవగాహన కల్పించారు.ఒక్క మహిళలను అవగాహన పరచడం అంటే కుటుంబాలను అవగాహన పరచడమేనని తద్వారా సమాజాన్ని మోసాల బారి నుండి కాపాడడమేనని అన్నారు.ప్రతి వినియోగదారులు మెలుకువలు నేర్చుకోవాలని అన్నారు.ప్రజలను చైతన్యం చేసి ఎవరు మోస పోకుండా చేయడమే తమ లక్ష్యం అని అన్నారు. వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ గ్రామ స్థాయి నుండి నగర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని బయట తినే పదార్థాలలో జరిగే మోసాలు ఎలా ఉంటాయి అనేది చక్కగా వివరించారు.అలాగే ప్రతి వస్తువు కొన్నప్పుడు బిల్లు,గ్యారంటి



కార్డు,వారంటీలను తీసుకోవాలని అప్పుడు మనకు ఏదైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు కేసు వేయడానికి ఇవి ఉపయోగ పడతాయని ముఖ్యంగా పిల్లలకు,గ్రామీణ వాసులకు వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించి ప్రజలు మోసపోకుండా చేస్తానని,ఎవరైనా మోసపోతే వారిచే వినియోగదారుల కోర్టును వినియోగించుకుని ఎలా బయటపడాలో తెలియజేస్తామని అన్నారు.చట్టానికి వియోగదారు లకు వారధి వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఉంటుందని తెలిపారు.మోసాలను అరికట్టే ప్రతి పని నాణ్యత పెంపొందించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో శైలజ,మహిళలు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా జక్కి శ్రీకాంత్





నమస్తే హైదరాబాద్ : :మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా జక్కి శ్రీకాంత్ ఎన్నికయ్యారు.వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో మాన్యశ్రీ కాన్షిరాం జయంతి సందర్భంగా వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మార్చి 15వ తారీఖు నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం కోసం మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కో కన్వీనర్ గా కంజర్ల మహేష్,వల్లందాస్ కుమార్,మరుపట్ల అంజయ్య,మామిండ్ల చెన్నయ్య యాదవ్,ఈరెల్లి శ్రీనివాస్,తాటికాయల వివేకానంద,మారపల్లి ఎల్లయ్య,చిన్న రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల జీవిత చరిత్రలను వారి ఆశయాలను వారి పోరాట స్ఫూర్తిని గ్రామ గ్రామాన ప్రచారం చేసి గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు రాజ్యాధికార లక్ష్యంతో ముందుకు వెళుతుందని కమిటీ కన్వీనర్ జక్కి శ్రీకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా మాదిగల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మాట్లాడుతూ ఈ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మహనీయుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# స్నేహితుడి చివరి చూపుకు కదిలిన స్నేహితులు



నమస్తే హైదరాబాద్ : :స్నేహితుడి చివరి చూపుకు స్నేహితులు కదిలారు.వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కోనేటి నాగశివ(25) శుక్రవారం రాత్రి కటాక్షపూర్ వద్ద జరిగిన ప్రమాదంలో చనిపోవటంతో తమ స్నేహితుడి చివరి చూపుకు స్నేహితులు, బంధువులు,కుటుంబసభ్యులు కదిలారు.ఊరి చివరన మృతదేహం వచ్చేవరకు వేచి చూసి డిజె పాటలు పెట్టి, ఊరేగింపుగా శవయాత్రను తీసుకెళ్ళారు.ఇలా స్నేహితులందరూ కలిసి బైక్ ర్యాలీ తీయటం అందరి హృదయాలను కదిలించింది.

# మృతుడి కుటుంబానికి మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి పరామర్శ



నమస్తే హైదరాబాద్ : గుండెపోటుతో మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పరామర్శించారు. రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో జర్నలిస్టులు ఐత మల్లేష్,ఐత లక్ష్మణ్ సోదరుడు ఐత వెంకన్న శనివారం గుండెపోటుతో మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పార్థివదేహానికి నివాళ్లు అర్పించి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మండల పార్టీ ముఖ్య నాయకులు గజవెల్లి ప్రసాద్, గబ్బె ట యాకయ్య,ఐత కుమార్,ఎండీ యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్ ను ప్రారంభించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్




నమస్తే హైదరాబాద్ : :నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ షాప్ ను వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ప్రారంభించారు.వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన చెలుకలపల్లి శ్రీకాంత్ కు చెందిన నూతన మెడికల్ షాప్,బేకరీ,క్రెడిట్ కార్డ్ సొల్యూషన్స్,వాటర్ ప్లాంట్లను హన్మకొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈకార్యక్రమంలో వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భాను ప్రసాద్, ఐనవోలు దేవస్థాన చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి,జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి,నాంపల్లి యాదగిరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెర ప్రశాంత్, దాడి రమేష్,దాడి రాజు,సీనపెల్లి కొమురయ్య, చెల్కలపల్లి అనిల్,శాగంటి యాకయ్య,సీనపెల్లి రాజు,సీనపెల్లి ఎల్లయ్య,అన్నారం కుమార్,పోతం మధు,పసునూరి నవీన్,వివిధ కుల సంఘ నాయకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.


# మృతుడి కుటుంబానికి పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం



నమస్తే హైదరాబాద్ : :రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుడి కుటుంబానికి వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కోనేటి నాగశివ (28) అనే యువకుడు శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు కటాక్షపూర్ వద్ద సైడ్ డివైడర్ ని ఢీ కొని మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా శనివారం మృతుడి నివాసానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.అనంతరం ఉపాశి రాంబాయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు 4000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# భద్రకాళీ దేవస్థానాన్ని సందర్శించిన సినీ హీరో శ్రీకాంత్

**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ప్రముఖ తెలుగు చిత్ర హీరో శ్రీకాంత్ సందర్శించారు.శనివారం ఆలయానికి విచ్చేసిన హీరో శ్రీకాంత్ కు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.పూజానంతరం ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



# కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** :కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశానుసారం సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమన్వయకర్త రావుల భాస్కర్ రావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన నైపుణ్యాలు విలువలతో కూడిన విద్య,కౌమార విద్య మొదలగు అంశాల పైన విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి వీరభద్రం మాట్లాడుతూ జీవితంలో ఎన్ని అవరోధాలు ఎదురైనా లక్ష్యం వైపు ప్రయాణం సాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# గిర్నిబావి వద్ద కాల్పులు జరగలేదు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**నమస్తే హైదరాబాద్ :** :కొమ్మాల జాతర సందర్భంగా గిర్నిబావి ప్రాంతంలో ప్రభ బండ్లను వరుస క్రమంలో తరలి వెళ్లే క్రమంలో కొంతమంది వ్యక్తులు అత్యుత్సాహం ప్రదర్శించడంతోపాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా సదరు ముందుకు వెళ్లే క్రమంలో పోలీసులకు ప్రభ బండ్లను తరలించే వారి మధ్య తోపులాట మాత్రమే జరిగింది.అంతేకాని ఈ సంఘటనలో ఎలాంటి పోలీస్ కాల్పులు జరగలేదని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.కొన్ని ప్రచార మధ్యమాల్లో ఈ సంఘటన లో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారు.ఎవరైనా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తలు సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టిన,వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.




# బహుజన రాజ్యాధికార పితామహుడు మాన్యశ్రీ కాన్షిరాం ఆశయాలను కొనసాగించాలి

## ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలి

### వర్ధన్నపేట ప్రజాసంఘాల నాయకులు



**నమస్తే హైదరాబాద్ :** :బహుజన రాజ్యాధికార పితామహుడు మాన్యశ్రీ కాన్షిరాం ఆశయాలను కొనసాగించాలని వర్ధన్నపేట ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్షిరాం జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ ఎస్సీ,ఎస్టీ,బీసీల ఐక్యతతో బహుజనులకు రాజ్యాధికారాన్ని తీసుకొచ్చిన గొప్ప నాయకుడు మాన్యశ్రీ కాన్సిరాం అని,ఆయన ఆశయంతో బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించాలని అన్నారు.ఈ దేశంలో అణగారిన వర్గాలు రాజ్యాధికారం చేపట్టాలని పోరాడి ఓట్లు మావి సీట్లు మీవా అనే నినాదంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు సార్లు ఒక దళిత మహిళను ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షిరాం అని అలాంటి నాయకుడు ఈ దేశానికి చేసిన సేవ ఎంతో గొప్పదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాదిగల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్,ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్,ఎమ్మార్పీఎస్ పొలిటి బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్,ప్రజా పార్టీ రాష్ట్ర నాయకులు మల్లెపాక చంద్రమౌళి,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద,అంబేద్కర్ సంఘం నాయకులు దాసరి బాబు,రాజు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 18న కేయూలో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

## పి.డి.ఎస్.యు. కేయూ అధ్యక్షులు బి. బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య

### కేయూ లైబ్రరీ ముందు వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ




**నమస్తే హైదరాబాద్ : :** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో మార్చి 18న నిర్వహించే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బి.బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి వి.కావ్యలు పిలుపునిచ్చారు. శనివారం పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు రాష్ట్ర సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు..
ఈ సందర్భంగా బి.బాలకృష్ణ,వి.కావ్యలు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం యుజిసి నూతన సంస్కరణల పేరిట దేశంలోని విశ్వవిద్యాలయాల మనుగడను స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సదస్సుకు విద్యార్థులు,అధ్యాపకులు, మేధావులు,ప్రజాస్వామిక వాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు వి.అనూష,గణేష్,నహాయ కార్యదర్శులు యాదగిరి,సాధన,నాయకులు సౌమ్య,శ్రీజ,చారి,నాగరాజు,పెరియార్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమైంది

## ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

### కాంగ్రెస్ ఎస్సీ విభాగం హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల



**నమస్తే హైదరాబాద్ :** ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.శనివారం హనుమకొండ చౌరస్తాలోని రామకృష్ణ హాస్పిటల్ లో కాంగ్రెస్ ఎస్సీ విభాగం హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా బొట్ల బిక్షపతి మాదిగ,పాలడుగు శ్రీనివాస్ మాదిగలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బొట్ల బిక్షపతి మాదిగ,పాలడుగు శ్రీనివాస్ మాదిగల మాట్లాడుతూ రాష్ట్రంలో వర్గీకరణ జరిగినందుకు సంతోషంగా ఉన్నామని అన్నారు.డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొదటి రాష్ట్రంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ,మాదిగలకు న్యాయం ప్రభుత్వ పరంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి, ఎమ్మెల్యేలు,మంత్రులు,ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు.మాదిగలను అక్కున చేర్చుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,కాంగ్రెస్ పార్టీతోనే ఏదైనా సాధించవచ్చని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి మాదిగల అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని, మాదిగల ముఖ్య నాయకులతో చేసిన కార్యక్రమం విజయవంతం చేసినందుకు మాదిగ నాయకులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు రణధీర్ మాదిగ,వినయ్ మాదిగ,శ్వేత మాదిగ,సుధాకర్ మాదిగ,మేరీ మాదిగ,శనిగరపు అనిత మాదిగ,రాములు మాదిగ,వీరేశం మాదిగ, కన్నారపు పరుశురాములు మాదిగ,బొల్లంపల్లి శ్రీనివాస్,బందారపు లక్ష్మయ్య,మేకల కృష్ణ,రోడ్ల మురళీకృష్ణ,పి.విక్రమ్,మాదిగ నాయకులు పాల్గొన్నారు.

## యువత,మహిళలకు స్వయం ఉపాధి,ఉద్యోగ అవకాశాలను కల్పించాలి

# అవకాశాలను అందిపుచ్చుకునేలా అధికారులు తోడ్పడాలి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





నమస్తే హైదరాబాద్ : :పరకాల నియోజకవర్గ యువత,మహిళలు స్వయం ఉపాధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా అధికారులు తోడ్పడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్,ట్రైనింగ్ సెంటర్,పాల డెయిరీల ఏర్పాటు,పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే జాబ్ మేళా నిర్వహణపై హనుమకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య,డాక్టర్ సత్య శారద,వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమం,ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను ఎమ్మెల్యేకు వివరించారు. టెక్స్టైల్ పార్క్,పాల డెయిరీ కి సంబంధించిన వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి ఎమ్మెల్యేకు తెలియజేశారు.టెక్స్టైల్ పార్క్,పాల డెయిరీల ఏర్పాటు,జాబ్ మేళా తదితర అంశాలపై కలెక్టర్లు,అధికారులతో కలిసి ఎమ్మెల్యే చర్చించారు.ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు,యువత సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో ఎన్నారైలు భాగస్వామ్యమయ్యేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు.మహిళలు,యువత ఉపాధి సాధించేలా అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.సబ్సిడీ పథకాలు అందేలా సమన్వయంతో చర్యలు చేపడదామన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన సొసైటీలు పాడి రంగంలో రాణించే విధంగా పాల డెయిరీల ఏర్పాటు చేయడానికి ముందస్తుగా స్ఫూర్తిగా నిలుస్తున్న ముల్కనూర్ సొసైటీలో శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాల రూపకల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.ఒక్కో బ్యాచ్ కు రెండు రోజుల పాటు ఇచ్చే శిక్షణలో సొసైటీ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాల పై రైతు సొసైటీ సభ్యులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.డెయిరీల ఏర్పాటుకు అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని,అందుకు సంబంధించిన ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు. పాడీలో కొత్త రైతులను ప్రోత్సహించేవిధంగా గుర్తించాలన్నారు.ఆ బాధ్యతను ఏపీఎంలకు అప్పగించాలన్నారు.రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని,వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.వచ్చే నెల నాలుగవ తేదీన దామెర మండలానికి రాష్ట్ర ఇటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమల స్థాపన ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలని అన్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకూ దాదాపుగా 3వేల 500మంది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నమోదై ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏప్రిల్ 4వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నామని,ఇందుకు 50 వరకు వివిధ సంస్థలు,కంపెనీలు వస్తున్నాయన్నారు.ఈ అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటును అందించాలన్నారు.



## ఎమ్మెల్యే రేవూరిని కలిసిన భక్తాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు

నమస్తే హైదరాబాద్ : ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసారు.పరకాల మండలం మల్లక్కపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.దేవాదాయ శాఖ నుండి వచ్చిన ఉత్తర్వులను ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి కమిటీ సభ్యులకు అందజేశారు.అనంతరం సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.

## ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది

- తిడుగు,సాగరం గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి బస్సు సర్వీస్ ఏర్పాటు
- ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ ఆగకూడదు
- గ్రామానికి త్వరలోనే బీటి రోడ్డు మంజూరు
- నేడు జరిగే ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయాలి

నమస్తే హైదరాబాద్ : ఎన్నో రోజులుగా తిడుగు,సాగరం గ్రామాల ప్రజల కోరిక మేరకు ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ఏర్పాటు చేసినట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య అన్నారు. జఫర్ గడ్ మండలం తిడుగు గ్రామంలో వరంగల్ బస్టాండ్ నుండి గర్నేపల్లి,తిడుగు,సాగరం మీదుగా జఫర్ గడ్ వరకు ఏర్పాటు చేసిన నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ఆర్టీసీ డీఎం ధరమ్ సింగ్ గారితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి,స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ తిడుగు,సాగరం గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీస్ అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న విషయాన్నీ గుర్తించి ప్రత్యేకంగా ఆర్టీసీ డీఎంకు బస్సు సర్వీస్ ప్రాముఖ్యతను వివరించి బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లో ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ ఆగకూడదని ఆర్టీసీ డీఎంకి సూచించారు.తుడుగు గ్రామంలో ఇప్పటికే 35లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరు ఇచ్చానని,అలాగే 5లక్షలతో ఓపెన్ జిమ్ మంజూరు చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే గ్రామానికి బీటి రోడ్డు,మహిళా కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.తిడుగు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యతనాదని వెల్లడించారు.నేడు జరిగే బహిరంగ సభను అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.







# ఎండిన వరి పంటలకు నష్టపరిహారం అందించాలి

## కెనాల్ కాలువలు పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలి

## సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు

నమస్తే హైదరాబాద్ : :రాష్ట్రంలో మండలంలో ఎండిన వరి పంటలకు సర్వే చేసి నష్టపరిహారం 50,000 ఎకరాకు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండెవైన రాజు డిమాండ్ చేశారు.ఎండిపోయిన వరి పంటలకు నష్టపరిహారం అందించాలని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో ప్రధాన రోడ్డుపై సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సభలో రాష్ట్రంలో ఎండిపోతున్న వరి పంట పొలాలకు నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మండలంలో నత్త నడక నడుస్తున్న,కెనాల్ కాలువలు,వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దేవాదుల కాలువ ద్వారా ఎండుతున్న వరి,మొక్కజొన్న చేనులకు వెంటనే సాగునీరు అందించాలని అన్నారు.కెనాల్ కాలువలు ఉన్న కాడ కెనాల్ ద్వారా రైతులకు నీరు అందడం లేదు.వెంటనే చర్యలు తీసుకుని రైతు పంట పొలాలకు కెనాల్ కాలువల ద్వారా నిర్మించి పంటలను ఎండిపోకుండా చూడాలన్నారు.వరి పంట పొలాలు,మొక్కజొన్న పంటలు ఎండిపోకుండా వెంటనే కెనాల్ కాలువలు ద్వారా నీరు వదిలి పంటలను కాపాడాలని,వదలని పక్షంలో రైతులను సమీకరించి కెనాల్ కాలువ,కాలువల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన





చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్,వడ్లకొండ సుధాకర్,నల్లతీగల శ్రీనివాన్,నక్క యాకయ్య,శంషుద్దీన్,ముక్కెర రాజు ఎస్కే ఇక్బాల్,తాటికాయల రేణుక,రాపర్తి రజిత, నీరటి కొమురయ్య,మొగలగాని రాములు,నర్సింగం, వేల్పుల రాములు,వి రాజు,ప్రభాకర్,నాగరాజు, శంషుద్దీన్,శ్రీను,భారతమ్మ,రవి,వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం

- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే నా లక్ష్యం
- ఒక్క ఏడాదిలోనే 800కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు
- ఇంత పెద్ద మొత్తంలో నిధులు రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాలేదు
- నేడు మధ్యాహ్నం 12గంటలకు సీఎం సభాస్థలికి చేరుకుంటారు
- 50వేల మందితో భారీ బహిరంగ సభ
- సభకు సంబదించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం
- అత్యధిక సంఖ్యలో తరలివచ్చి సీఎంకు ఘన స్వాగతం పలకాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి,ఎంపీ కడియం కావ్య









**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా,వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ నేడు మధ్యాహ్నం 12:00గంటలకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం శివునిపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా 50వేల మందితో భారీ కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు,ఈ సభను నియోజకవర్గ ప్రజలు,మహిళలు,రైతులు, యువకులు,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. శంకుస్థాపనలు చేయనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయి అగ్రిమెంట్లు కూడా అయ్యాయని,శంకుస్థాపన చేసిన వెంటనే పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.ప్రారంభం అయిన పనులను 18నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు.ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల పైచిలుకు నిధులు కేటాయించారాని,ఇంత పెద్ద మొత్తంలో ఏ నియోజకవర్గానికి నిధులు మంజూరు కాలేదని ఇది స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం ప్రేమకు నిదర్శనమని తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికి భారీ జన సమీకరణతో కృతజ్ఞతలు తెలపనున్నట్లు వెల్లడించారు.కావున ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ

16న స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్,46 కోట్లతో 100 పడకల అస్పత్రి,26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్,148 కోట్లతో దేవాదుల కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణం,38 కోట్లతో పంచాయతీ రాజ్ బిటి రోడ్ల నిర్మాణం, 5 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణం,స్టేషన్ ఘనపూర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్ తోపాటు 24 కోట్లతో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మారుమూల తాండలకు రోడ్లు,బంజారా భవన్ నిర్మాణం,102 కోట్లతో మహిళ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులు,బ్యాంక్ లింకేజ్ లోన్లు,12 కోట్లతో 5 సబ్ స్టేషన్లు,ఒక డివిజనల్ ఆఫీస్ నిర్మాణం,250 కోట్లతో 5000 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,35 కోట్లతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించుకోబోతున్నామని తెలిపారు.త్వరలో వరంగల్ జిల్లా రూపురేఖలు మారబోతున్నాయని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు.వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నారని వెల్లడించారు.ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు,అండర్ గ్రౌండ్ డ్రైనేజి,ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం,టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధి జరుగుతుందన్నారు.కాజీపేట డివిజన్ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ అన్నారు.నష్కల్ నుండి చింతలపల్లి నష్కల్ నుండి హసన్ పర్తి రైల్వే బైపాస్ లైన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, నూతన బైపాస్ లైన్ ఔటర్ మీదగావస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని కేంద్ర మంత్రిని కలసి కోరాం అన్నారు.మనందరి సమిష్టి కృషితో రానున్న రోజులలో వరంగల్ జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డీలిమిటేషన్ సెగలు.. కాంగ్రెస్ వ్యూహంపై బీఆర్ఎస్, బీజేపీ రియాక్షన్ ఇదే..



డీలిమిటేషన్‌పై దక్షిణాది జంగ్ సైరన్ మోగిస్తున్న వేళ.. తెలంగాణకు కూడా ఈ సెగలు తాకాయి. డీలిమిటేషన్ పై అఖిలపక్షం నిర్వహిస్తామని అధికార కాంగ్రెస్ అంటుంది. 22న స్టాలిన్ భేటీ కంటే ముందే తెలంగాణలో అఖిలపక్ష భేటీ ఉ ంటుందన్నారు సీఎం రేవంత్. కానీ.. మీటింగ్ ఎప్పుడు ఉంటుందో ప్రకటించలేదు. అయితే.. కాంగ్రెస్ నిర్వహించే అఖిలపక్ష భేటీకి తాము దూరంగా ఉంటామన్నాయి బీఆర్ఎస్, బీజేపీ. అంతేకాదు సర్కార్‌పైనే రివర్స్ ఎటాక్ చేస్తున్నాయి. తమిళ రాజకీయ ట్రాప్‌లో పడ్డారని విమర్శలు గుప్పిస్తున్నాయి.ఆరు గ్యారెంటీలపై నిర్వహించండి: బీజేపీ

డీలిమిటేషన్ అనేది అసలు చర్చించే అంశమే కాదు.. అఖిలపక్షం పేరుతో అనవసర రాద్ధాంతం ఎందుకని ప్రశ్నిస్తోంది కమలం పార్టీ. 2026 తర్వాత పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగ సవరణ జరిగిన తర్వాత.. అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని బీజేపీ చెప్తుంది. కేంద్రంపై డీఎంకే విష ప్రచారం చేస్తుంటే.. దానికి కాంగ్రెస్ జత అయ్యిందన్నారు బీజేపీ ఎంపీ లక్ష్మణ్.లేని అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందుకు అని ప్రశ్నించారు ఎంపీ లక్ష్మణ్. ముందు ఆరు గ్యారంటీలపై అఖిలపక్ష సమావేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలపై అఖిలపక్షానికి బీఆర్ఎస్ కూడా డిమాండ్ చేయాలన్నారు లక్ష్మణ్.ఇటీవల కూడా కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం అఖిలపక్షం నిర్వహించింది తెలంగాణ ప్రభుత్వం. కానీ.. రకరకాల రాజకీయ, రాజకీయేతర కారణాలు చూపుతూ రెండు ప్రధాన పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ ఆల్ పార్టీ మీటింగ్‌కు డుమ్మా కొట్టాయి. ఇప్పుడు కూడా అఖిలపక్షానికి వెళ్లేది లేదని తెగేసి చెప్పాయి. మొన్నటి ఆల్ పార్టీ మీటింగ్‌కు మజ్లిస్ నుంచి అసదుద్దీన్ తప్పిస్తే.. విపక్ష ఎంపీ ఒక్కరు కూడా హాజరు కాలేదు. ఇప్పుడు డీలిమిటేషన్ పేరుతో.. మళ్లీ మరో అఖిలపక్షానికి రెడీ అయింది కాంగ్రెస్. మరి ఈ సమావేశానికి ఎవరు హాజరవుతారు, ఎప్పుడు నిర్వహిస్తారన్నది.. హాట్ టాపిక్‌గా మారింది.

# భద్రాచలంలో వైభవంగా తలంబ్రాల వేడుక.

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే రామయ్య పెండ్లి పనులు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి సందర్భంగా ఆగమశాస్త్రం ప్రకారం జగత్కల్యాణం నిర్వహించనున్నారు. భద్రాద్రి లోని మిథిలా స్టేడియంలో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణానికి సంబంధించిన పనులను ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. ఉత్తరద్వారం వద్ద స్థానాచార్యులు స్థలసాయి, ప్రధానార్చకులు విజయ రాఘవన్ నేతృత్వంలో రోలు రోకలికి దేవతలను ఆవాహన చేసి, పసుపు కొట్టి తలంబ్రాలు కలిపే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉ భయ తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తాము ఎంతో భక్తితో గోటితో ఒలిచిన బియ్యాన్ని శిరస్సు పై ధరించి, గిరిప్రదక్షిణ గావించి తలంబ్రాలలో కలిపారు. చాలా మంది భక్తులు హోలీ పూర్ణిమ నాడు రామయ్యను పెండ్లి కుమారునిగా చేస్తారాని భావిస్తారు.స్వామివారి తలంబ్రాల తయారీ కోసం తానీషా కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం గులాల్ కలిపారు. కుంకుమ, పసుపు, సెంటు, రోజ్ వాటర్, నూనె, నెయ్యి కలిపి పరిమళాలను జోడిస్తారు. బేడా మండపం వద్ద స్వామివారికి అభిషేక మహోత్సవం నిర్వహించారు. స్వామివారికి డోలోత్సవం చేశారు. పలువురు భక్తులు గోటి తలంబ్రాలను అందించారు. ఏర్పాట్లను ఈఓ రమాదేవి పర్యవేక్షించారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..